ICSE ACADEMY
www.spellbeeacademy.com

SpellIndia
INDIA's No. 1
SPELLING BEE
Preparatory Study Material Provider
www.phonicsestore.com

Pati's

# Specimen Papers

# PREPARE

for

# ICSE

Class 10

# Telugu

Pati's

# ICSE ACADEMY: How to Prepare for ICSE Class 10 exams

https://www.spellbeeacademy.com/icse.html

## How to Prepare for ICSE Class 10 exams : Free Resources

Please click on subject to proceed further.

We will keep adding resources here till "March 2026".


So, save this link, keep visiting and stay updated.


( Resources include : Syllabus, Past Year Papers, Specimen Papers, Competency based Questions, Books pdf downloadable, 350+ Term Papers / Prelim Papers of various schools - across subjects, etc. )


01 English Literature
02 English Language
03 Geography
04 History & Civics
05 Physics
06 Chemistry
07 Mathematics
08 Biology
09 Computer Applications
10 Physical Education
11 Hindi
12 Commercial Studies
13 Economics
14 Technical Drawing
15 Environmental Science
16 Home Science
17 Gujarati
18 Marathi
19 French


Pati's

SCAN QR code to buy the book at amazon NOW.

















**Scan QR code** for Free Access to
500+ Prelim Papers across 20 subjects


















Prepare for ICSE CLASS 10
Telugu

Free Resources

SCAN QR CODE Now

Pati's

ICSE ACADEMY

# Specimen Papers

- 2023

ICSE ACADEMY

# ICSE 2023 EXAMINATION

## SPECIMEN QUESTION PAPER

## TELUGU

## (SECOND LANGUAGE)

---

*Maximum Marks: 80*

*Time allowed: Three hours*

*Answers to this Paper must be written on the paper provided separately.*

*You will not be allowed to write during the first 15 minutes.*

*This time is to be spent in reading the question paper.*

*The time given at the head of this Paper is the time allowed for writing the answers.*

---

***Section A** is compulsory – **All** questions in **Section A** must be answered.*

*Attempt **any four** questions from **Sections B,** answering at least **one** question each from the **two** books you have studied and **any two** other questions from the same books you have studied.*

*The intended marks for questions or parts of questions are given in brackets [ ].*

---

## SECTION A

*(Attempt **all** questions.)*

**Question 1**

Write a short composition in **Telugu** of approximately **250** words on **any one** of the following topics: [15]

ఈ క్రింది విషయములలో ఏదైనా ఒక దానిని గూర్చి సుమారు 250 పదములతో తెలుగులో ఒక సంక్షిప్త వ్యాసమును వ్రాయుము:

(i) మంచి పుస్తకములను పఠించవలసిన ఆవశ్యకతను గూర్చి వివరిస్తూ పట్టణములతో బాటు దేశములోని ప్రతి గ్రామమునందును గ్రంథాలయములను ఏర్పాటు చేయుట ఎంత అవసరమో తెలియజేస్తూ వాటి వలన కలుగు ఉపయోగములను గురించి చర్చిస్తూ ఒక వ్యాసమును వ్రాయుము.



ICSE ACADEMY

(ii) నేడు ప్రకటనలు అనేవి మానవ జీవితంలో అంతర్భాగాలైపోయాయి. అవి ప్రజాజీవనంపై ఎలాంటి ప్రభావాన్ని చూపుతున్నాయో,వాటి వలన మనకు కలుగు లాభాలేమిటో, నష్టాలేమిటో వివరిస్తూ ఒక చక్కని వ్యాసమును వ్రాయుము.

(iii) ప్రస్తుతం మన దేశంలో అవినీతి, లంచగొండితనం మితిమీరిపోవుచున్నవి. ప్రజాధనము మన దేశ ప్రజావసరాలకు ఉపయోగపడకపోగా విదేశాలకు తరలిపోవుచున్నది. దీనికి అడ్డుకట్ట వేయడంలోగల సాధ్యాసాధ్యములను వివరిస్తూ వ్యాసము వ్రాయుము.

(iv) "మానవుడు ప్రతిపాదించును. భగవంతుడు నిర్వర్తించును" (Man proposes. God disposes) అనే సామెత ఆధారంగా ఒక చక్కని కథను వ్రాయుము.

(v) ఈ క్రింది చిత్రమును (Picture) బాగుగా పరిశీలింపుము. ఆ చిత్రములోని అంశమును గూర్చి నీకు తోచిన కథను గానీ, వ్యాసమును గానీ నీ సొంత మాటలలో వ్రాయుము.



**Question 2**

Write a letter in **Telugu** in approximately **120** words on **any one** of the topics given below: [7]

ఈ క్రింది విషయములలో ఏదైనా ఒక దానిని గూర్చి సుమారు 120 పదములలో తెలుగులో ఒక లేఖను వ్రాయుము :

(i) నీవు ఒక పోటీలో పాల్గొని ప్రథమ స్థానంలో నెగ్గిన కారణంగా నీకు , నీ తల్లిదండ్రులకు, నీ పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు కల్గినవి. ఆ విషయమును గూర్చి వివరిస్తూ నీ ఆప్త మిత్రునికి ఒక లేఖను వ్రాయుము.


Pati's ICSE ACADEMY

(ii) మీరు నివసిస్తున్న గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టరును నియమించకపోవడం వలన ప్రజలకు కలుగుచున్న ఇబ్బందులను వివరిస్తూ వెంటనే తగిన చర్యలను తీసుకోవలసినదిగా కోరుతూ ప్రధాన వైద్యాధికారికి (Chief Medical Officer) ఒక లేఖను వ్రాయుము.

**Question 3**

Read the passage given below and answer in **Telugu** the questions that follow using your own words as for as possible**:**

ఈ క్రింది విషయమును బాగుగా చదివి అర్థం చేసుకొని సాధ్యమైనంతవరకు నీ సొంత మాటలలోనే క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములు వ్రాయుము:

స్వతంత్ర భారతావనికి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ పండితుడు. రాధాకృష్ణ బహుముఖ ప్రజ్ఞాశాలి. ఈయన మద్రాసు రాష్ట్రంలోని తిరుత్తణి గ్రామంలో సర్వేపల్లి వీరసామయ్య గారికి 5 సెప్టెంబర్, 1888 వసంవత్సరంలో రెండవ కుమారుడుగా జన్మించాడు. రాధాకృష్ణుడు ఏక సంధాగ్రాహి. చిన్నతనం నుండి రాధాకృష్ణ జనన, మరణముల పైనను, దేవునిపైనను దృష్టి నిలిపి తదేకముగా ఆలోచించేవాడు. రామాయణ, మహాభారత గ్రంథములను చదివి విశ్లేషించేవాడు. అతని తెలివితేటలు చూసి ఉపాధ్యాయులే ఆశ్చర్యపోయేవారు.

రాధాకృష్ణుడు చిత్తశుద్ధితో విద్యాభ్యాసం గావించాడు. అతడు తరగతిలో ఎల్లప్పుడు ప్రథముడుగా ఉంటూ ఉండేవాడు. ఈయన రాయవెల్లూరులోని మిషన్ కాలేజీలో ఎమ్. ఎ. చదివి ప్రథమ స్థానంలో ఉత్తీర్ణుడయ్యాడు. మద్రాసులోని క్రిస్టియన్ కాలేజీ నుండి బి. ఎ పట్టాను పొందాడు. ఈయన సర్వ మత గ్రంథాలను ఆమూలాగ్రం చదివి వంటబట్టించుకున్నాడు. అన్ని మతాలు మంచిని పెంచమనే బోధిస్తున్నాయి అని గ్రహించాడు.

ఉన్నత విద్య అనంతరం రాధాకృష్ణ పండితుడు శివకామమ్మను పెండ్లి చేసుకున్నాడు. 1908 లో "వేదాంతాలలోని నియమాలు వాటి ఉపయోగాలు" అనే గ్రంథాన్ని రచించాడు. ఈ గ్రంథం పండితులను, వేదాంతులను, తత్త్వోపాసకులను, మేధావులను ఆకర్షించింది. ఆ గ్రంథం గొప్పతనాన్ని వాళ్ళు వేనోళ్ల పొగిడారు.

రాధాకృష్ణ ఆదర్శ ఉపాధ్యాయుడు కూడా. ఈయన అనేక మంది బీద విద్యార్థులు ఉచిత విద్యను అందించారు. ఈయన 1908వ సంవత్సరంలో మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో తత్త్వశాఖ సహాచార్యుడిగా నియమింపబడ్డాడు. రాధాకృష్ణ బోధించే పాఠాలను వినటానికి విద్యార్థులు ఉవ్విళ్లూరేవారు. 1909 లోఈయన

తత్త్వాచార్యుడయ్యాడు.

రాధాకృష్ణ పాశ్చాత్య తత్త్వ శాస్త్రవేత్తలైన బెర్గ్సాసన్, ప్లేటో మొదలగు వారి రచనలను, ప్రవచనాలను ప్రబోధాలను తరచి చూశాడు . ఈయన 1927 లో భారతీయ జీవన దృక్పథము అనే గ్రంథాన్ని రచించాడు.ఈయన రచించిన గ్రంథాలు హిందూ మతం యొక్క ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పి నాస్తికున్ని కూడా ఆస్తికునిగా చేసేవి. 1939లో ఆయన ఉపన్యాసాలన్నియు "ఆదర్శ జీవన" పేరుతో ముద్రింపబడినవి.

(i) రాధాకృష్ణగారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారు? [2]

(ii) రాధాకృష్ణగారు తన చిన్నతనంలో వేటిపై దృష్టి నిలిపి తదేకంగా ఆలోచించేవారు? [2]

(iii) రాధాకృష్ణ గారి విద్యాభ్యాసమును గూర్చి తెల్పుము? [2]

(iv) రాధాకృష్ణగారు రచించిన ఏ గ్రంథం ఎవరెవరిని ఆకర్షించింది? [2]

(v) రాధాకృష్ణగారి భార్య పేరు ఏమిటి? ఆయన ఉపన్యాసాలు ఏ పేరుతో ముద్రింపబడినవి? [2]

**Question 4**

Answer the following according to the instructions given below: [8]

(i) క్రింది గీత గీసిన పదాలకు సరియైన పర్యాయపదాలు గుర్తించి రాయండి:

1. భారతదేశములో ఎత్తైన <u>పర్వతం</u> కాంచనజంగ.

   (a) కొండ, మైదానము

   (b) గిరి, కొండ

   (c) అంబోధి, ధరణి

   (d) శిఖరము, సౌధము

2. నందన వనములో అనేక <u>తరువులు</u> కలవు.

   (a) చెట్టు, వృక్షము

   (b) అరణ్యము, జలము

   (c) వృక్షము, వనము

   (d) ఫలము, గమనము

ICSE ACADEMY

(ii) క్రింది గీత గీసిన పదాలకు సరియైన వ్యతిరేక పదములను గుర్తించి రాయండి:

1. ఉత్తములు ఎల్లప్పుడు మంచి పనులను చేస్తారు.
   - (a) మంచివారు
   - (b) సజ్జనులు
   - (c) అధములు
   - (d) బీదవారు

2. పక్షులు నింగిలో విహరించును.
   - (a) గగనము
   - (b) అంతరిక్షము
   - (c) మిన్ను
   - (d) నేల

(iii) క్రింది గీత గీసిన పదాలకు సరియైన విడదీసిన పదాలను గుర్తించి రాయండి:

1. మహేంద్రుడు సభలో కొలువై ఉన్నాడు.
   - (a) మహో + ఇంద్రుడు
   - (b) మహా +ఇంద్రుడు
   - (c) మహా + ద్రోణుడు
   - (d) మా + ఇంద్రుడు

2. దీపావళి అనగా దీపములవరుస.
   - (a) దీపా + వళి
   - (b) దీప + ఆవళి
   - (c) దీపా + అవళి
   - (d) దీపము +వళి

(iv) క్రింది గీత గీసిన పదము నందలి అక్షర దోషాన్ని కనిపెట్టి, క్రింది వాటిలో సరియైన సమాధానాన్ని గుర్తించి రాయండి:

1. పుస్తక పఠనం ద్వారా విగ్నానము పొందవచ్చును.
   - (a) విజ్ఞానము
   - (b) విఘ్నానము
   - (c) విజ్నానము
   - (d) జ్ఞానము



ICSE ACADEMY

2. మానవుడు సంగజీవి

(a) శంగజీవి

(b) షంగజీవ

(c) శంఘుజీవి

(d) సంఘుజీవి

## SECTION B

*(Attempt **four** questions from this **Section**.)*

*(You must answer at least **one** question from each of the **two** books you have studied and **any two** other questions.).*

పద్య కదంబము (పద్య భాగము)

**PADYA KADAMBAMU (POETRY)**

**Question 5**

Read the extract given below and answer in **Telugu,** the questions that follow:

ఈ క్రింది పద్యమును చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :

"తెలి నులి వెచ్చయోగిరము దియ్యని చారులు దిమ్మనంబులున్
బలుచని యంబళు ల్చెఱకు పాలెడనీళ్లు రసావళు ల్పలం
బులును సుగంధి శీతజలము ల్వడపిందెలు నీరు జల్లయున్
వెలయగ బెట్టు భోజనము వేసవి జందన చర్చమున్నుగన్"

*అతిథి సేవనము -శ్రీకృష్ణదేవరాయలు.*

*Athidisevanamu - Srikrishnadevarayalu*

(i) విలిబుత్తూరు గ్రామ ప్రజలు అతిథులకు ఎటువంటి సేవలు చేసేవారు? [3]

(ii) వేసవికాలంలో విష్ణుచిత్తుడు విష్ణు భక్తులకు ఎట్టి ఆహారాన్ని పెట్టెడి వాడు? [3]

(iii) శ్రీకృష్ణదేవరాయల కాలమేమి? ఆయన ఆస్థాన కవులను ఏమనేవారు? [2]

(iv) క్రింది పదములకు అర్థాలు వ్రాయుము. [2]

(a) క్షీరము.

(b) విత్తము.



ICSE ACADEMY

Pati's ICSE ACADEMY

**Question 6**

Read the extract given below and answer in **Telugu,** the questions that follow:

ఈ క్రింది పద్యమును చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :

"నిను సేవింపగ నా పదల్పొడమనీ, నిత్యోత్సవం బబ్బనీ,

జనమాత్రుండననీ,మహాత్ముడననీ, సంసారమోహంబు

పైకొననీ, జ్ఞానముగల్గనీ, గ్రహగతుల్ కుందింపనీ,

మేలువచ్చినరానీ, యవి నాకు భూషణములే శ్రీకాళహస్తీశ్వరా!"

*శతక మంజరి -కాకుత్సం శేషప్ప కవి*

*Sathakamanjari - Kakuthsam Seshappa Kavi*

(i) కవి తనకు ఏవి అలంకారములని ఈశ్వరునితో చెప్పుతున్నాడు? [3]

(ii) భగవంతుడు ఎవరెవరికి ఏయే రూపములలో ఆహారాన్నందిస్తున్నాడో వివరింపుము. [3]

(iii) ధూర్జటి ఏ కాలానికి చెందినవాడు? ఆయన వ్రాసిన ప్రబంధం పేరేమి? [2]

(iv) క్రింది పదములకు అర్థములను వ్రాయుము. [2]

(a) కరి.

(b) మకరందము.

**Question 7**

Read the extract given below and answer in **Telugu,** the questions that follow:

ఈ క్రింది పద్యమును చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :

"మాకు శరణాలయమ్మిది; నీకు గూర్చు

తల్లి తండ్రియు, మనుచు పుట్టిల్లు సుమ్ము

నీకు వాత్సల్య మియ్యది, మాకు వరము;

సంతతివి నీవు, స్వామి యాచకుల మేము!"

*మాతృ మందిరం -దేవులపల్లి కృష్ణశాస్త్రి*

*Mathru mandiram - Devulapalli Krishnasasthri*

(i) భారతదేశం "యదార్థ పూజాలయము"అనే విషయాన్ని కవి ఎలా సమర్థించాడు? [3]

(ii) మాతృమూర్తి యొక్క ఔన్నత్యాన్ని గురించి వ్రాయుము? [3]



Pati's ICSE ACADEMY

Pati's
ICSE ACADEMY

(iii) దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి రచనలను, బిరుదులను వ్రాయుము? [2]

(iv) క్రింది పదములకు అర్థములను వ్రాయుము. [2]

(a) కూర్మి.

(b) శిరస్సు

## గద్య కదంబము (గద్య భాగము)

## GADYA KADAMBAMU (PROSE)

**Question 8**

Read the extract given below and answer in **Telugu** the questions that follow

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :

"ఒక ఉద్యమము పుట్టినప్పుడే ఉద్యమ కవి పుడతాడు. ఆ ఉద్యమము యొక్క వెలుగు నీడల్ని వెన్నంటి చిత్రిస్తాడు. ఏ దేశములోనైనా వర్తమాన సంఘటనలకు ప్రప్రథమముగా స్పందించేవాడు కవి".

*స్వాతంత్ర్యోద్యమ నేపథ్యములో ప్రబోధ గీతాలు- డా. రావి భారతి.*

*Swathanthryodyama Nepadhyamlo Prbodha Geetalu-Dr. Raavi Bharathi.*

(i) పాఠ్యభాగంలో చెప్పబడిన ఉప్పుసత్యాగ్రహ ఉద్యమాన్ని గూర్చి వివరించుము. [3]

(ii) సి. నా. రె ఏమని హూంకరించారు? [3]

(iii) రావి భారతి తల్లిదండ్రులెవరు? ఆమె ఏ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందారు? [2]

(iv) ఉద్యమం యొక్క స్వభావాన్ని గురించి రచయిత ఏం చెప్పారు ? [2]

**Question 9**

Read the extract given below and answer in **Telugu** the questions that follow

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :

"మహాప్రభో ఇంతవఱకు చరిత్రలో కనివిని యెరుగని విశేషమును తాము సెలవిచ్చితిరి. ఎవరైనను చనిపోయినచో ఒక పెట్టెలో పరుండబెట్టి శ్మశానమునకు తీసుకునిపోవుదురు".

*రిక్తహస్తములు -విద్యాప్రకాశానందగిరి స్వామి*

*Rikthahasthamulu - Vidyaprakasanandagiri Swamy*



Pati's
ICSE ACADEMY

Pati's
ICSE ACADEMY

(i) "ఎంతటి రాజాధిరాజైనను తన కర్మఫలితమును అనుభవించక తీరదు కదా"!! సందర్భమును వ్రాయుము. [3]

(ii) అలెగ్జాండరు పశ్చిమ దేశమునకు ఏ విధంగా ప్రయాణమయ్యెను? [3]

(iii) విద్యా ప్రకాశానందగిరి స్వామి అసలు పేరేమిటి? వారు దేనికి వ్యాఖ్యానమును రచించారు? [2]

(iv) ఈ పాఠ్యభాగంలో రచయిత చెప్పిన నీతి ఏమిటి? [2]

**Question 10**

Read the extract given below and answer in **Telugu** the questions that follow

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :

> "ఇల్లాగా - చీమగారు దబాయిస్తుంటే, నా నోటంట మాట రాలేదు. నిజమే! చీమగారన్నట్టు రాజుగారి కొడుకులకు చేపలు పట్టుకొనవలసిన అవసరమేముంది"?
>
> *ఒక చీమకథ- రావూరి భరద్వాజ.*
>
> *Oka Cheema Kadha -Ravuri Bharadwaja*

(i) చీమ కథలో ఏయే లొసుగులు ఉన్నాయని చీమ రచయితతో చెప్పింది? [3]

(ii) ఆదిమ సమాజం లోని పాలకులను గూర్చి వివరింపుము. [3]

(iii) రావూరి భరద్వాజ గారి తత్త్వం ఎటువంటిది? [2]

(iv) సామాజిక చైతన్యం కలిగిన చీమలను రచయిత ఏం చెయ్యమన్నాడు? [2]

**గణపతి - చిలకమర్తి లక్ష్మీ నరసింహం (నవల)**

**GANAPATHI-CHILAKAMARTHI LAKSHMI NARASIMHAM (NOVEL)**

**Question 11**

Read the extract given below and answer in **Telugu** the questions that follow:

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము.

> "మనస్సు మరియొక పదార్థము మీదకి గాని యాలోచన మీదకిగాని చలింపకుండా నిశ్చలము చేసి యొక్క నిముషము మీరు ధ్యానము చేయుదురేని గణపతి రూపము మీకు భావగోచరమగును"



Pati's
ICSE ACADEMY

(i) గణపతి బడి మానుటకు చెప్పిన సాకులు ఏవి? [3]

(ii) "తన దృష్టిలో గాడిద సర్వవిధముల శ్రేష్ఠము" అని చెప్పుటకు గణపతి ఇచ్చిన ఉదాహరణలు ఏమిటి? [3]

(iii) గణపతి రూపమును వర్ణించుము. [2]

(iv) గణపతికి జాతక చక్రము వేయించాలని గంగాధరుడు ఎందుకు తలచెను? [2]

**Question 12**

Read the extract given below and answer in **Telugu** the questions that follow:

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము.

> "భోజన విషయమున నాతడు సర్వభక్షకుడని చెప్పవలెను. ఇది ఇష్టమది ఇష్టము లేదన్న మాట లేదు. ఏమి దొరకనపుడు విసరకాయలు, కందికాయలు జొన్న చేలలో మాచబియ్యము తాటిపండు మొదలైనవి గూడ నతడు ఆరగించును".

(i) ముచ్చెల ఉబలాటమును గణపతి ఏ విధముగా తీర్చుకొనెను? [3]

(ii) గాడిద నెక్కి తిరుగుచున్నాడన్న మాట విని మేనమామ గణపతి తల్లితో పలికిన పలుకులేవి ? [3]

(iii) శ్రాద్ధ భోజనములకు గణపతి వెళ్ళుటకు గల కారణమేమి? [2]

(iv) ఇతర గ్రామ ప్రజలను మభ్యపెట్టి గణపతి ఏ విధంగా డబ్బులు అడిగెడువాడు? [2]

**Question 13**

Read the extract given below and answer in **Telugu** the questions that follow:

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము.

> "అలాగే దయ్యములు గూడ మంచి యుద్దేశ్యముతో జమత్కారము కోసమిటువంటి పనులు చేయును. కాబట్టి భయపడనక్కరలేదు. ఆ ఉపన్యాసములు విని దెబ్బ తిన్న అతడు సంతుష్టుడయ్యెను".

(i) కోటు గుడ్డలు లేవు అనిన యజమానితో గణపతి ఏమని పలికెను? [3]

(ii) యజమాని ఇచ్చిన సైను గుడ్డలను తీసుకొనివచ్చి గణపతి తన స్నేహితుల వద్ద ఎట్లు సమర్థించుకొనెను? [3]

Pati's
ICSE ACADEMY

(iii) దయ్యములను గూర్చి గణపతి ఇచ్చిన ఉపన్యాసమెట్టిది? [2]

(iv) గణపతి మిత్రులు ఐక్యముతో ఏది కోరవలెనని పలికిరి? [2]

### విష్ణుశర్మ ఇంగ్లీషుచదువు - సి. ఎస్. రావు (నాటకము )
### VISHNUSHARMA ENGLISHCHADUVU - C. S. RAO (DRAMA)

**Question 14**

Read the extract given below and answer in **Telugu** the questions that follow:

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము.

"వీళ్ళందరూ నీతరం వాళ్ళు గనుక వీళ్ళను చూపిస్తున్నావ్. వీళ్ళు లేకపోతే నువ్వే డేనియల్ వని ఋజువేమిటి"?

(i) డేనియల్ తాను డేనియల్ నే అని ఎలా నిరూపించుకున్నాడు? [3]

(ii) విష్ణుశర్మ గారు కాలేజి పిల్లల అల్లరిని ఎలా నియంత్రించారు? [3]

(iii) రాఘువ తన కలలోనికి ఏవేవి వస్తాయని చెబుతున్నారు? [2]

(iv) ఇంద్రసభలోనికి ప్రవేశించిన చిన్నయసూరి ఎలా ఉన్నాడు? [2]

**Question 15**

Read the extract given below and answer in **Telugu** the questions that follow:

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము.

"వేదిక మీదున్న తిక్కన గారు ఆ చిత్రపటంలో తిక్కన గారిలా లేరు"

(i) విశ్వనాథ వారిని ఎవరు ఏమని దీవించారు? [3]

(ii) గుంటూరు సభ విశేషాలను వివరింపుము. [3]

(iii) పట్టణ టౌన్ హాల్ లో తాను ఏర్పాటు చేయబోయే సభకు ఎవరెవరు వస్తారని విశ్వనాథవారు చెప్పారు? [2]

(iv) వరలక్ష్మి తన పిల్లలకు ఏమి పెట్టి ఎక్కడికి పంపించింది? [2]


Pati's
ICSE ACADEMY

Pati's ICSE ACADEMY

**Question 16**

Read the extract given below and answer in **Telugu** the questions that follow:

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము.

> "అది సరే . ఇందాక ఉపన్యాసాలు అన్నావు. నువ్వు చెప్పే ఉపన్యాసాల్లో దేని గురించి మాట్టాడతావు".

(i) విశ్వనాథ వారు తాను, తన ఉపన్యాసాల్లో ఏయే విషయాల గురించి మాట్లాడతానని విశ్వనాథ వారితో అన్నారు? [3]

(ii) గురజాడ అప్పారావు పంతులు గారిని గురించి వివరింపుము. [3]

(iii) మనిషి యొక్క తత్త్వమును గూర్చి విశ్వనాథ వారు ఏమని చెప్పారు? [2]

(iv) ఇంగ్లీషులో ఏకాక్షరాలు ఎన్ని? అవిఏవి? [2]



Pati's ICSE ACADEMY

Pati's ICSE ACADEMY

# Prepare for ICSE CLASS 10 Telugu

## Free Resources

## SCAN QR CODE Now

Pati's

ICSE Academy

Prepare for ICSE CLASS 10
Free Resources

SCAN QR CODE Now

History/Civics

Geography

Maths

Physics

Chemistry

Biology

Hindi

Physical Education

Computer Applications



www.spellbeeacademy.com

Pati's

ICSE Academy

Prepare for ICSE CLASS 10
Free Resources

SCAN QR CODE Now

Economics

Commercial Studies

French

Robotics & AI

Home Science

EVS

Marathi

Gujarati

Odiya



www.spellbeeacademy.com

**Scan QR code** for Free Access to
500+ Prelim Papers across 20 subjects

